న్యాయ వ్యవస్థపై ప్రజల్లో ప్రగాఢ విశ్వాసం

- జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

హుజూర్‌నగర్, నవంబర్ 8 : ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థపట్ల ప్రజలు ప్రగాఢ విశ్వాసాన్ని కలిగి ఉన్నారని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కోర్టులో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను ఆశ్రయించి, సత్వర న్యాయాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, బాలకృష్ణ, రాఘవరావు, మూర్తి, సైదులు, నాగార్జున, నరేశ్, లక్ష్మారెడ్డి, అంజయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పిల్లలకు మంచి లక్షణాలు అలవర్చాలి : జడ్జి శ్రీవాణి

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీవాణి

పెన్‌పహాడ్, నవంబర్ 8 : తల్లిదండ్రులు, గురువులు కలిసి పిల్లలకు మంచి లక్షణాలు అలవర్చేలా బోధన చేయాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి శ్రీవాణి అన్నారు. శుక్రవారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ అభినవ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని దోసపహాడ్ ఆవాసం జంగంపడిగ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె హాజరై మాట్లాడారు. పిల్లల ఎదుట మద్యం, డ్రగ్స్, గుట్కా, చెడు వ్యసనాలు చేయవద్దన్నారు. తల్లిదండ్రులకున్న అలవాట్లు పిల్లలకు వచ్చే అవకాశం ఉందని సూచించారు. మరుగుదొడ్లు, తరగతి గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నోడల్ ఆఫీసర్ హుజరాంనాయక్‌ను ఆదేశించారు. పాఠశాల అభివృద్ధి కోసం న్యాయవాది హసీన రూ.5వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి, డపుకు మల్లయ్య, పద్మజ, న్యాయవాదులు సత్యనారాయణపిళ్లై, ప్రవీణ్, వేణు బలరాం, వెంకటరత్నం, హస్రంనాయక్, సీఆర్‌పీ సైదులు, రేణుక పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి : తాసీల్దార్

ఓటు నమోదు పోస్టర్ ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ దయానందం

తుంగతుర్తి, నవంబర్ 8 : 18 ఏండ్లు నిండిన యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తాసీల్దార్ దయానందం అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ఎదుట శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం రెండ్రోజుల పాటు కొత్త ఓటు నమోదు, సవరణలకు అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీటీ కంతమయ్య, ఆర్ఐ శ్రీనివాస్, ఐకేపీ సీసీ గడ్డం యాదగిరి, రెవెన్యూ సిబ్బంది, వీబీకేలు, మహిళలు పాల్గొన్నారు.

నాగారం, నవంబర్ 8 : జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకవాలని తాసీల్దార్ బ్రహ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు కోసం ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చెస్ పోటీల్లో సూర్యాపేట విద్యార్థుల ప్రతిభ

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సూర్యాపేట చెస్ క్రీడాకారులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 8 : ఎస్‌జీఎఫ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగ సమాఖ్య సంయుక్తంగా కోదాడ పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన చెస్ పోటీల్లో సూర్యాపేట పట్టణానికి చెందిన రాడికల్ చెస్ అకాడమి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 200ల మందికి పైగా పాల్గొన్న ఈ పోటీల్లో 20మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా అందులో ఆరుగురు సూర్యాపేటకు చెందిన వారే ఉన్నారు. అండర్-17 బాల,బాలికల విభాగంలో ఇందిరా, రమ్య, లిప్సిక శివాని, తన్వీర్ ఉన్నారు. అండర్ -14 బాల, బాలికల విభాగంలో శృతిక, మహేశ్వరి దీక్షిత్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కోచ్ ఎడవెల్లి అనిల్‌కుమార్ తెలిపారు.

11 నెలల తరువాత అభివృద్ధి పనులు : కౌన్సిలర్

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ భరత్ మహాజన్

సూర్యాపేటటౌన్, నవంబర్ 8 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల తరువాత పట్టణంలోని వార్డులో అభివృద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నామని 17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ అన్నారు. వార్డులో రూ.5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత 14 నెలలుగా మున్సిపాలిటీకి రావాల్సిన ప్రగతి నిధులు ప్రభుత్వం నుంచి రావడం లేదని, కలెక్టర్ చొరవ చూపి అభివృద్ధిని గాడిలో పెట్టాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్, రేగట్టె సైదులు, మామిడిశెట్టి అంజయ్య, వేల్పుల ప్రభాకర్, కనుకు మారయ్య, కనుకు హేబేలు, మున్సిపల్ డీఈ సత్యారావు, ఏఈ తిరుమలేశ్, సివిల్ అసిస్టెంట్ రేగట్టి భార్గవ్, శంకర్, కల్యాణ్ పాల్గొన్నారు.

50శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి : నాగయ్య

మద్దిరాల, నవంబర్ 8 : పీఆర్సీ నివేదిక తెప్పించుకొని 50శాతం ఫిట్మెంట్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి నాగయ్య అన్నారు. మండలంలోని కుక్కడం గ్రామంలో శుక్రవారం భోజన విరామంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని మంజూరు చేయాలని కోరారు. జీఓ నంబర్ 317పై నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సులను అమలు పర్చాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED HELPERS
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు
''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | ఉమ్మడి నల్గొండ : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | భువనగిరి : 9182777196 | యాదాద్రి : 9182777638

సర్వే వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలి

- జిల్లా ప్రత్యేకాధికారి అనితా రామచంద్రన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి అనితా రామచంద్రన్, చిత్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 8 : సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పాత్ర చాలా ముఖ్యమైందని, తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి సంస్థ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి అనితారామచంద్రన్ అన్నారు. కలెక్టరేట్‌లో ఆర్డీఓలు, తాసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో సర్వే, ధాన్యం కొనుగోళ్లపై శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. వివరాల నమోదులో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు కూడా శిక్షణ ఇవ్వాలని, ఎంట్రి జరిగే దగ్గర సెంటర్ ఇన్‌చార్జి ఉండాలని సూచించారు. సందేహాలుంటే పై అధికారులను అడిగి నివృత్తి చేసుకొని, ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని పొందు పర్చాలని సూచించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చామని సర్వేకు జిల్లా సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేట డివిజన్‌లో 1,77,771, కోదాడ 87,796, హుజూర్‌నగర్ 99,265పూర్తయిందని, జిల్లాలో మొత్తం 3,64,832 హౌజ్ లిస్టింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 310 సెంటర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈరోజు వరకు 18.41 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు డీసీఎస్ఓ డి.రాజేశ్వర్ తెలిపారు. స్టోరేజీ కోసం 24రైస్ మిల్లులు, ఎనిమిది ఇంటర్ స్టోరేజ్ గౌడౌన్స్ ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో 1.18మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేయడానికి సరిపోను గోడౌన్స్ ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఏసీ పి.రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, సీపీఓ ఎల్.కిషన్, ఆర్డీఓలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, రమాదేవి, రామదుర్గారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ శిరీష, డీసీఓ పద్మజ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్‌నాయక్, ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, డీసీఎస్ఓ డి.రాజేశ్వర్, డీఈఓ అశోక్, డీవైఎస్ఓ రామచంద్రారావు, సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనసూయ ఉన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

గరిడేపల్లి : సమగ్ర కుటుంబ సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తాసీల్దార్ బండ కవిత అన్నారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఉన్న 17,801 ఇండ్లను సర్వే కోసం గుర్తించినట్లు తెలిపారు.

నూతనకల్ : మండలపరిధిలోని మాచనపల్లి, లింగంపల్లి గ్రామాల్లో సర్వేను తాసీల్దార్ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. రోజు వారి నివేదికలను సూపర్‌వైజర్లకు పంపించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ హస్సేన్ ఉన్నారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధులను అరికట్టాలి : శ్రీనివాస్

మందులు పంపిణీ చేస్తున్న జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రావు

పెన్‌పహాడ్, నవంబర్ 8 : పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులు, సీజనల్ వ్యాధులను గుర్తించి నివారించాలని పశు సంవర్ధకశాఖ, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సహకారంతో పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో 25 ఎదకు రాని, 25ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులను పరీక్షించి చికిత్స చేయించినట్లు తెలిపారు. అలాగే 135 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, డాక్టర్ ఎర్రంశెట్టి కిరణ్‌కుమార్, డాక్టర్ జయసుధ, డాక్టర్ శ్రీకాంత్, గోపాల మిత్రలు మహబుబ్, అలీ, నగేశ్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ఐఏఎల్ మహాసభలను విజయవంతం చేయాలి : శ్రీనివాస్

కోర్టులో న్యాయవాదులతో కలిసి మాట్లాడుతున్న శ్రీనివాస్

సూర్యాపేటటౌన్, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ జేకే రెసిడెన్సిలో నిర్వహించే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రెండో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘ నాయకుడు బొమ్మగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కోర్టు ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు తొగిటి మురళి, తాళ్లపల్లి సత్యనారాయణ, దోరెపల్లి రమేశ్, డాకా శ్రీనివాస్‌నాయుడు, నరసింహారావు, గుడూరు శ్రీనివాస్, నారాయణ, లతీఫ్, గుగులోతు రాజారాం, ప్రతాప్, సైదులు ఉన్నారు.

మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న ట్రాక్టర్ మెకానిక్ అసోసియేసన్ సభ్యులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 8 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చివ్వెంల మండలం సూర్యనాయక్ తండాకు చెందిన ట్రాక్టర్ మెకానిక్ జాటోతు వీరన్న కుటుంబానికి అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 50వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అక్బర్, పల్స మహేశ్, అనిల్‌కుమార్, యూసుఫ్, రాయపాటి శ్రీను, కుందారపు నాగిరెడ్డి, బంధనాథం రాజు, గొండ్ర మల్లేశ్ ఉన్నారు.

పోటీ పరీక్షల్లో రాణించాలి : ఎంఈఓ కళారాణి

చివ్వెంల, నవంబర్ 8 : విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని ఎంఈఓ కళారాణి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో టీపీయూఎస్ అందించిన ఉచిత స్టడీ మెటీరియల్స్‌ను శుక్రవారం ఆమె విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో యామ రమేశ్, మాధవి, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్, నాగార్జునచారి, జానిరెడ్డి, శంకర్, భవాని పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీను నాయక్

తుంగతుర్తి, నవంబర్ 7 : మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ శ్రీను నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణశ్రీ, హెడ్‌కానిస్టిబుల్ గోపినాయక్, కానిస్టిబుళ్లు సైదులు, రాంబాబు, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య గురులింగం, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి : నాగయ్య

తుంగతుర్తి, నవంబర్ 8 : మతోన్మాద విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద అమరవీరులకు శుక్రవారం నివాళులర్పించి మాట్లాడారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి : మహేశ్

నూతనకల్, నవంబర్ 8 : ముదిరాజ్‌లను బీసీ-'డీ' నుంచి 'ఏ'లో చేర్చాలని ఆ సంఘం జిల్లా నాయకుడు బోయిన మహేశ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమానికి ఏటా రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వీరస్వామి, వీరకృష్ణ, వెంకన్న, శ్రీనివాస్, యుగేంధర్, రాములు, చంద్రయ్య, రవికుమార్ ఉన్నారు.

పద్మశాలి భవన్‌లో వసతి కల్పించాలి : సతీశ్

సూర్యాపేటటౌన్, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని పద్మశాలి కుల బాంధవులకు చెందిన గృహంలో ఆ కులస్తులకు వసతి కల్పించాలని సంఘం కన్వీనర్ మిట్టకోల సతీశ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పద్మశాలి కులంలో పేదలు ఉన్నారని, వారికి హాస్టళ్లలో ఉండి చదువుకునే స్థోమత లేదని, వారి కోసం వసతిని కేటాయించాలని చెప్పారు.

అంగన్‌వాడీలో బాక్సులు పంపిణీ

గరిడేపల్లి, నవంబర్ 8 : స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు మండల కేంద్రానికి చెందిన మేకపోతుల గోపి-వినోద దంపతులు తమ కుమార్తె హర్ధిత గౌడ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం టిఫిన్ బాక్సులు అందించారు. తేజగౌడ్, టీచర్ ధనమ్మ, సదాలక్ష్మి ఉన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడ రూరల్, నవంబర్ 8 : పట్టణ పరిధిలోని అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం మాలధారులకు అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన చల్లా గురుస్వామి -సుజాత దంపతులు అన్నదానం కోసం రూ.18,116 అందించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

సుధాకర్ (ఫైల్)

పెన్‌పహాడ్, నవంబర్ 8 : మండలంలోని బ్రిడ్జి అన్నారం గ్రామంలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కల్లెం సుధాకర్(20) గురువారం మధ్యాహ్నం వ్యక్తిగత పని నిమిత్తం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బైక్‌పై బయల్దేరాడు. రాత్రి అవుతున్నా తిరిగి ఇంటికి రాకపోవడంతో తెలిసిన వారు, బంధువుల ఇండ్లలో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ తెలియరాలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామ పరిధిలోని సాగర్ ఎడమ కాల్వ కట్టపై సుధాకర్‌కు చెందిన బైక్, సెల్‌ఫోన్, చెప్పులను గుర్తించారు. సుధాకర్ సోదరుడు నాగరాజు ఆచూకీ కోసం కాల్వ వెంట వెతుకుతూ వెళ్లగా.. గరిడేపల్లి మండలం అగ్రహారం గ్రామ రిజర్వాయర్‌లో ఉదయం 11 గంటలకు సుధాకర్ మృతదేహం కనిపించింది. తమ్ముడి మృతిపై అనుమానాలున్నాయని నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఆంగోతు యాదగిరి తెలిపారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడికి పరామర్శ

పాలకవీడు, నవంబర్ 8 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి తల్లి కామేశ్వరమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ, మండల బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కామేశ్వరమ్మ మృతదేహానికి నివాళులర్పించి అంజిరెడ్డిని ఓదార్చారు. పరామర్శలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డీసీసీబీ జిల్లా డైరక్టర్ అప్పిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేశ్ బాబు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

ప్రావిజినల్ లిస్ట్‌పై అభ్యంతరాలు తెలుపాలి

సూర్యాపేట, నవంబర్ 8 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూర్యాపేట పరిధిలోని ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలో ఖాళీగా ఉన్న రెండు మెడికల్ ఆఫీసర్ పోస్టులను ఎన్ఆర్‌హెచ్ఎం కింద కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. అందుకు సంబంధించి ప్రావిజనల్ లిస్టును https://suryapet.telangana.gov.in వెబ్‌సైట్‌లో, డీఎంహెచ్ఓ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై ఉంచారు. ఈ లిస్ట్‌పై అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11నుంచి 14వ తేదీ వరకు లిఖితపూర్వకంగా, ఆధారాలతో సంబంధిత ధ్రువపత్రాలు డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలకు డీఎంహెచ్ఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి : సీఐటీయూ

మేళ్లచెర్వు, నవంబర్ 8 : సిమెంటు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు పనికి తగ్గ కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యుడు బతికే పరిస్థితి లేదన్నారు. ఆయన వెంట జానీ, సైదులు, ఎల్లయ్య ఉన్నారు.

మండల సమగ్ర శిక్షణ నూతన కార్యవర్గం

తిరుమలగిరి, నవంబర్ 8 : మండల సమగ్ర శిక్షణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా గొడుగు సోమేశ్వర్, ఉపాధ్యక్షుడు సుస్మిత, రాజీవ్, ప్రధాన కార్యదర్శి పోరెల్ల వెంకన్న, కోశాధికారి రాధారపు సోమేశ్, కార్యవర్గ సభ్యులుగా తదితరులను ఎన్నుకున్నారు.

హరి మృతి తీరని లోటు : సీపీఐ

హరికిషన్ అంతిమయాత్రకు హాజరైన జనం

కోదాడ, నవంబర్ 8 : నమస్తే తెలంగాణ మునగాల విలేకరి చిల్లంచర్ల హరికిషన్ మృతి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మునగాల మండల కేంద్రంలో దివంగత సీనియర్ సీపీఐ నాయకుడి కుమారుడు చిల్లంచర్ల హరికిషన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి వారు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం హరికిషన్ వామపక్ష ఉద్యమానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుగా సమాజంలోని లోపాలను ఎత్తిచూపుతూ బలహీన వర్గాల సమస్యలను తెలియజేశారన్నారు. నివాళులర్పించిన వారిలో నమస్తే తెలంగాణ దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ తొవిటి మహేందర్, ఎడిషన్ ఇన్‌చార్జి మడూరి నరేందర్, బ్యూరో ఇన్‌చార్జి మర్రి మహేందర్‌రెడ్డి, స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ గుప్తా, నియోజకవర్గ ఇన్‌చార్జీలు హరికిషన్, ప్రవీణ్, విలేకరులు సతీశ్, మేకల శ్రీనివాస్‌రావు, దొడ్డ సురేశ్, పార్టీల నాయకులు, ఉప్పల యుగంధర్‌రెడ్డి, సుంకర అజయ్‌కుమార్, వల్లూరి రామిరెడ్డి, రాయపూడి చిన్ని మట్టారెడ్డి, మండల వెంకటేశ్వర్లు, బుచ్చి పాపయ్య, డీఎస్పీలు శ్రీధర్‌రెడ్డి, పార్థసారధి, సత్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పీఏసీఎస్ గోడౌన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నడిగూడెం, నవంబర్ 8 : మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. వల్లాపురంలో పీఏసీఎస్ ఎరువుల గోడౌన్‌ను ప్రారంభించి, సిరిపురం గ్రామంలో కోదండరామ స్వామి నూతన పాలకమండలి సభ్యులతో ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సిరిపురం జడ్పీహెచ్ఎస్‌లో మౌలిక వసతులు, తరగతి గదులను పరిశీలించారు. అదే విధంగా కాగిత రామచంద్రాపురం గ్రామంలో డబుల్‌బెడ్రూమ్ కాలనీకి 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి, అంగన్‌వాడీ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా డీసీఓ పద్మ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ సరిత, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎంపీఓ విజయకుమారి, పీఏసీఎస్ చైర్మన్ కొల్లు రామారావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలి : సీపీఐ

మాట్లాడుతున్న పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, నవంబర్ 8 : ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. మిల్లర్లు రోజుకో ధర నిర్ణయిస్తూ రైతులను దోచుకుంటున్నారని